తూర్పుగోదావరి జిల్లా పిఠాపురము తాలూకా ఎలాగ శ్రీంద పాలనమ్మేదుమాలపై 1962 తప్పనిసరి రేట్లు కంటే 1967 తప్పనిసరి ప్రకారము శిస్తు రేట్లు తగ్గాయి దీనివలన పొమ్ము వసూలు ముందరా రావలసిన పైకాలు రైతులు చెల్లిస్తున్నారు అని కారణం చెప్పినప్పుడు 1967 లో కూడా రైతులు శిస్తులు చెల్లించారు, రశీదులున్నాయి పొమ్ము ప్రతిపత్తికి వసూలు అయినవి అయినా యీ మొత్తాలు 6 వ నంబరు నోటీసులమీద నార్ వసూలుకానట్టు నోటీసు యిచ్చి కొత్తగా శిస్తు వసూలు చేస్తున్నారు

రోగడ తప్పు ప్రకారం ఎకరానికి 15 రూపాయలు శిస్తురేటు పెంచి అ రూపాయలపై 1967 తప్పనిసరి ప్రకారము 9 60 రూపాయలు మాత్రమే. ఇట్టి రూపాయలపై రోగడ వెల్లించి పైకము రైతులకు ముందరా రావలసిన దాదా వున్నది ఇలావంటి సంవత్సరాలలో రైతులకు 6 వ నంబర్ నోటీసు యివ్వకుండా రావలసిన పైకాన్ని యీ సంవత్సరం శిస్తు క్రింద వసూలుకోవలసివస్తే 6 వ నంబర్ నోటీసు యివ్వలేదు పైకా యీ గ్రామములో మొదటిసారి నంబరు శిస్తురెటువలే వున్నది. రెండవసారి శిస్తులో ముందుగా చేసుకోవలసిన అలా చేయలేదు రెన్యూ బోర్డువారికి వున్నట్టు శ్రీరంగపు వెళ్ళినట్లు తెలుస్తున్నది ఈ విషయము రెన్యూ వారికి చెప్పగా యింతవరకూ పరిష్కారంలేదు. రైతులకు రావలసిన పొమ్ము ముందరా వసూలవలసిన అవస్థతో రెండవసారి శిస్తు వసూలు చేస్తున్నారు.

సోవియట్ ఉపగ్రహ ప్రయోగ పరంపర

అమెరికా రక్షణమంత్రి కంగారు

మాస్కో, ఏప్రిల్ 26

సోవియట్ శాస్త్రవేత్తలు కాస్మోస్ - 218 అనే ఒక యాంత్రికగ్రహాన్ని నిన్న ప్రయోగించారు. దానిని తిరిగి భూమిపైకి రప్పించారు. అంతకు ముందే. యీ ప్రయోగం గురించి ప్రకటన ఏదీ వెలువడకపోవడాన్ని పురస్కరించుకొని అమెరికా రక్షణశాఖ మంత్రి ర

వియత్నాం శాంతిచర్చలకు స్థల నిర్ణయ సమస్య

మూడో పక్షానికి వదలాలని అమెరికా

వాషింగ్టన్, ఏప్రిల్ 25

వియత్నాం, ప్రాథమిక శాంతి సంప్రదింపులకు అనువైన స్థలాన్ని నిర్ణయించే విషయాన్ని మూడో పక్షానికి వదలివేయాలని అమెరికా ప్రభుత్వం హానోయ్‌కి సూచించింది

లాహోర్‌లోని తన రాయబార కార్యాలయంద్వారా అమెరికా ప్రభుత్వం ఈ ప్రతిపాదనతోకూడిన పత్రమొకటి హానోయ్ ప్రభుత్వానికి అందజేసిందని, వాషింగ్టన్ అధికారులు చెప్పారు.

స్థల నిర్ణయం విషయంలో ఏర్పడ్డ ప్రతిష్టంభన తొలగింపుకు అమెరికా ఈ సూచన చేసిందని అన్నారు.

మూడోపక్షం అనేది బహుశా లాహోర్ రాయబారి సంప్రదించి ఉండవచ్చునని భావిస్తున్నారు. పారిస్‌లో సంప్రదింపుల జరిపేటప్పుడు ఉత్తర వియత్నాం ఉత్తరాదిన ఉండటం వల్ల సమావేశం ఈ సందర్భంలో పేర్కొంటున్నారు.

ఉత్తర వియత్నాం జవాబు

టోకియో, ఏప్రిల్25

వియత్నాం ప్రాథమిక శాంతిచర్చల స్థలం విషయంపై అమెరికా కాలాగా చేసిన ప్రతిపాదనకు ఉత్తర వియత్నాం నేడు జవాబు పంపింది. లాహోర్‌లోని అమెరికా రాయబారి విలియమ్ హెచ్ సుల్లివాన్‌కు ఉత్తర వియత్నాం రాయబార కార్యాలయం వారు పంపింది. హానోయ్ ప్రభుత్వ జవాబు అందవేసింది. అయితే అ పత్రంలో యేమున్నదో తెలియజేయబడ లేదు.

ఉభయ పక్షాల పారిస్‌లో శాంతి తర్పం స్థలంగా అంగీకరించిన పక్షమని యాక్కడ విడంతుడు వివరిస్తున్నాయి.

అమెరికా రాయబారి సుల్లివాన్ ఉత్తర వియత్నాం దౌత్య వ్యవహారాల ఉద్యోగి గుయేన్ డాన్‌తో, వియాంటియాన్ పరిసర ప్రాంతంలో వున్న గుయేన్ డాన్ నివాస గృహంలో 38 నిముషాలు పాటు తర్పలు జరిపారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ మార్చి 31 చేసిన ప్రకటన తర్వాత జరిపిన సమావేశాలలో యిది మరొకటి. హానోయ్ ఉదాసీనతపై సుల్లివాన్ వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

హంఫ్రీ ఆశాభావం

అప్పర్డ్ (మిన్నెసోటా), ఏప్రిల్ 25

వియత్నాం ప్రాథమిక శాంతి తర్పలు స్థలంపై "అతిస్వల్ప కాలంలోనే అమెరికా, ఉత్తర వియత్నాంలు ఒప్పందానికి రాగలవని అమెరికా ఉపాధ్యక్షుడు రాబర్ట్ హంఫ్రే నేడిక్కడ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మిన్నెసోటా విశ్వవిద్యాలయ న్యాయశాస్త్ర పాఠశాల విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఆయన యిలా అన్నారు.

"శత్రువుతో రైతం వుంటే సంప్రదింపులు విజయవంతం అవగలవు. అమెరికా ఉత్తర వియత్నాంలకు ఉభయులకు ఆమోదయోగ్యమైన స్థలాన్ని కనుగొనటానికి ప్రయత్నాలు తర్పలు సాగిస్తున్నారు. మాత్రం నేను హామీ యివ్వగలను.

రాజమండ్రి మున్సిపల్ ఉపాధ్యక్ష పదవి

శ్రీ వెంకటేశ్వర్రావు ఎన్నిక

రాజమండ్రి, ఏప్రిల్ 25

రాజమండ్రి మున్సిపల్ ఉపాధ్యక్షుడుగా నేడు ప్రజల్ ఇలవరదిన ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ జాంపాని వెంకటేశ్వరరావు ఎగిరారు.

శ్రీ జాంపాని వెంకటేశ్వరరావుకు 19 ఓట్లుగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పతి టి. సత్యనారాయణకు 17 ఓట్లువచ్చాయి.

శ్రీ పతి సత్యనారాయణ ఓటు చెయ్యడం వీలుగా కౌన్సిల్ సభ్యులకు మంత్రి శ్రీ రామలింగారెడ్డి ప్రత్యేక తర్పాణ పంపారు

1968-69 లో కేంద్రప్రభుత్వ ఖర్చు

మొత్తం రు. 4709 కోట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

1968-69 సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం మొత్తం అప్పులు రు 4709 కోట్లు ఉంటుందని అంచనా. ఇందులో సాంఘిక అర్థిక సర్వేసులుకాగా రు 2489 కోట్లు అనగా 51.8 శాతం ఉంటుంది.

1966-67 లో రు. 4451 కోట్లు ఉన్న అప్పు 1967-68 లో రు 4681 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదల 1967-68 లో 3.9 శాతం, 1968-69 లో 1.7 శాతం కలదు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

1969 ఏప్రిల్ నుంచి ప్రారంభం అయ్యే నాల్గవ ప్రణాళిక వైఖరి గురించి కేంద్ర మంత్రివర్గం ఈరోజు చర్చించింది.

అయితే చర్చలు పూర్తికాలేదు. ప్రస్తుతం మంత్రివర్గం ముందున్న పత్రం ఖరారు చివర్దిన ముందుకు పోయే లాగా మరోసారి మంత్రివర్గం చర్చలు జరుపుతుంది.

ప్రణాళికలో పెద్ద మార్పులు చేయాలని ఏమీ మంత్రివర్గం భావించటంలేదు.

కత్తిపట్టిన విద్యార్థులు

గోరఖ్‌పూర్, ఏప్రిల్ 25

విన్న ఇక్కడ స్థానిక కళాశాలలో జరుగుతున్న పరీక్షల పందర్భంగా ఇన్విజిలేటర్లుగా ఉంటున్న ఉపాధ్యాయుల ప్రాణాలకోసం వచ్చిన స్థితి ఏర్పడింది. బి. ఎస్ సి పరీక్షలు వ్రాస్తున్న ముగ్గురు విద్యార్థులు కత్తులు తీసి బెదిరించటం మూలంగా ఈ ఎత్తి ఏర్పడిందని తెలుస్తోంది.

పరీక్ష హాల్లో కాపీకొడుతున్న ఒక బి ఎస్ సి విద్యార్థిని అప్పుడు డ్యూటీలో ఉన్న ఇన్విజిలేటర్ పట్టుకొనగా ఆ విద్యార్థి కత్తితీసి బెదిరించాడని, అనంతరం మరి ఇద్దరు విద్యార్థులు కూడా కత్తులు పెరికితీసి బెదిరించి మొత్తం వాళ్లనందర్నీ పరీక్ష హాలునుండి బయటికి తోసివేసారని తెలుస్తున్నది.

పరీక్షలు వ్రాస్తున్న ఆ విద్యార్థుల ఒక బంద జరాబు పత్రాలను తగలబెట్టారని, ఆ ప్రదేశానికి పోలీసులు వచ్చేలోగా పారిపోయారని తెలుస్తున్నది.

విజయవాడలో మే దినోత్సవం

అతివాదపార్టీలు, కార్మిక సంఘాల సమిష్టి కార్యక్రమం

విజయవాడ, ఏప్రిల్ 25

ప్రపంచ కార్మికవర్గ పర్యవసానముగా మే దినోత్సవాన్ని విజయవాడలో ఐక్యంగా జరపాలని, నేడు సమావేశమయిన అతివాద పార్టీలు, కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశం నిర్ణయించింది.

పాయింత్రం 7 గంటలకు హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన ఈ సమావేశానికి, పట్టణ యువజన కార్మిక సంఘ నాయకుడు శ్రీ ఉప్పులపాటి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు.

మే దినోత్సవంనాడు ఉదయం వివిధ కేంద్రాలలో పతాకావిష్కరణలు వగైరాలతో పాటు, పాయింత్రం 5 గంటలకు పెద్ద ప్రదర్శన జరపాలని నిర్ణయించారు. ఈ ప్రదర్శన పాతపోస్టాఫీసు నుండి పాయింత్రం 4 గంటలకు గాంధీనగర్‌లోని న్యూఇండియా హోటల్ సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతుంది.

సభ సమావేశానికి మార్క్సిస్టుపార్టీ మినహా, పట్టణంలోని మిగతా అతివాద పార్టీలు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

రేపల్లె తాలూకాలో

2 వేల ఎకరాల బంజరు వేలానికి ప్రభుత్వదుష్టయత్నం

సాగుదార్ల తీవ్ర ప్రతిఘటన

[విశాలాంధ్ర విలేకరి]

రేపల్లె, ఏప్రిల్ 25

రేపల్లె తాలూకా గంగిడిపాలెం, పోరుమామిళ్ల, అమృతాపల్లి, అడవులదీవి, కాలగుర్తి రెవిన్యూ గ్రామాలకు సమీపంలోని రెండు వేల ఎకరాల బంజరు భూములు వేలము వేయటానికి ప్రభుత్వం దుష్టయత్నం చేసింది. ఈ రోజు ప్రభుత్వం గంగిడిపాలెం పరిసరాలలో ఉన్న భూమిని రేపల్లె తాలూకా ఆఫీసర్‌లు వేలము వేయటానికి ఆఫీసర్‌దార్ పుత్రమించారు. వేలము పాటను అడ్డుకొనుటకు తాలూకా కమ్యూనిస్టు పార్టీ, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం మార్క్సిస్టు పార్టీ తాలూకా కమిటీ, వ్యవసాయ కార్మికసంఘాలు వేరువేరుగా వినతిపత్రాలను సమర్పించాయి.

అయినప్పటికీ ఆఫీసర్‌దార్ మొండిగా పాటను ప్రారంభించారు. పాయింత్రం 5 గంటలకు పెద్ద ప్రదర్శన జరపాలని నిర్ణయించారు. ఈ ప్రదర్శన పాతపోస్టాఫీసు వద్ద పాయింత్రం 4 గంటలకు హైస్కూలువద్ద వుంది. ప్రదర్శన తర్వాత పాయింత్రం 6 గంటలకు గాంధీనగర్‌లోని న్యూఇండియా హోటల్ సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతుంది.

సభ సమావేశానికి మార్క్సిస్టుపార్టీ మినహా, పట్టణంలోని మిగతా అతివాద పార్టీలు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

3 సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సు రద్దు

హైదరాబాదు, ఏప్రిల్ 25

బి ఎస్. సి. విద్యార్థులకు ఏర్పాటు చేసిన మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సును వచ్చే సంవత్సరం నుండి శాశ్వతంగా రద్దు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు శ్రీ టి. ఆర్. దాస్ నేడు ఇక్కడ పత్రికలవారితో అన్నారు

ప్రస్తుతం ఇంజనీరింగ్ పట్టభద్రులు విదేశాలకు వెళ్ళి ఏడు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సులోకూడా ప్రవేశించటం శాశ్వతంగా తగ్గిస్తామని అన్నారు.

ఈవిధంగా ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ కళాశాలలోని 1755 ప్రవేశాలలో 510 ప్రవేశాలు తగ్గుతాయి.

మూడు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన కళాశాలేతర రాష్ట్రంలో ఇంకా పరిశ్రమగా ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల, రాష్ట్ర ప్రభుత్వం యొక్క అనంతపూర్, కాకినాడ, హైదరాబాదులోని నాగార్జున ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి.

నాగాలాండ్‌లో పోరాటం విరమణ గడువు పొడిగింపు

కోహిమా, ఏప్రిల్ 25

నాగాలాండ్ పోరాట విరమణ గడువును, మే 1 నుండి 3 మాసాల పాటు పొడిగిస్తూ, గవర్నర్ శ్రీ వి. కె. నెహ్రూ ఈ రోజు ఉత్తర్వులు జారీ చేశారు.

మూడు వెంబడిపాటు. పోరాట విరమణ గడువును పొడిగించాలని, రహస్య నాగాల కోరారు.

నాగా ప్రధాని హెచ్చరిక

కోహిమా ఏప్రిల్ 25

నాగాలాండ్ ప్రధాని శ్రీ అంగామి నే దిక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ పోరాట విరమణ కాలంలో ఎట్టి రాజకీయ ప్రయోజనం లేనియెడల పోరాట విరమణ యొక్క ప్రయోజనం నశించగలదని, రాబోయే పోరాట విరమణ కొండలలోనే జరుగుతుందని చెప్పాడు.

చైనా మైదానంలో పదవద్దని ప్రజలను ఆయన హెచ్చరించాడు.

పోరాట విరమణ విషయాన్ని ఉల్లంఘించి ఇతర దేశాలనుండి ఆయుధాలను దిగుమతి చేస్తున్నందుకు అజ్ఞాతనాగాలను విమర్శించాడు.

అజ్ఞాత నాగాలు ఇంతవరకూ పోరాట విరమణ నిబంధనలన్నీ ఉల్లంఘిస్తూనే వచ్చారని, చైనా అధికారులైన అజ్ఞాత నాగాల ప్రమాదం నుండి, చైనా ప్రమాదం నుండి జాగ్రత్త పడాలని ప్రజలను ఆయన హెచ్చరించాడు.

ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్‌నగర్‌లో అమెరికా రాయబార్యాయుల్లోనికి ప్రయివేటు రంగంలో నెలకొల్పిన వైలాన్ దారపు ఫ్యాక్టరీకి పారంభోత్సవం జరిగింది.

రు. 175 కోట్లు మార్కెట్ రుణ సేకరణ నిర్ణయం

కేంద్ర ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

మార్కెట్‌నుండి రు. 175 కోట్ల రుణాన్ని 5½ శాతం వడ్డీపై సేకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ విషయాన్ని నేడు అధికార రీత్యా ప్రకటించింది

ఈ రుణాన్ని తిరిగి 1995 లో ప్రభుత్వం రుణదాతలకు తిరిగి చెల్లించుకుంది.

ఈ రుణాలను సగటు రుపాయోగాని, చెక్కులు, పెకూ రీతిలో రూపంలోగాను, జారీకు బాండ్ రూపంలోగాను ప్రభుత్వం స్వీకరించుకుంటుంది.

మే 11 నుండి 13 వ తేదీవరకు ఈ రుణాలను ప్రభుత్వం స్వీకరించుకుంటుంది.

రు. 175 కోట్ల రుణం పరిమాణమయితే 13 వ తేదీకి ముందే రుణసేకరణ ఆగిపోతుంది.

జాతీయ బాండ్లను ఈ రుణంక్రింద ఇవ్వదలచితే ముందు వాటిని వరుసగా మార్చి, ఆ తర్వాత కొత్త రుణసేకరణ క్రింద ప్రభుత్వానికి యివ్వవచ్చు. ఇలా యిచ్చే బాండ్ల మొత్తానికి మే 11నుండి 5½ శాతం వడ్డీ లభిస్తుంది.

ఈ కొత్త రుణాలు కాలాన్ని దరఖాస్తులు రిజర్వ్ బ్యాంకులో అర్పించుకోవలసి యుంటుంది. రిజర్వ్‌బ్యాంక్ లేదా స్టేట్ బ్యాంక్‌లో దాఖలుపరచాలి.

5½ శాతం వడ్డీ యిచ్చే జాతీయ ప్రణాళిక బాండ్లను (1961) మే 12 వ నాడు 11 వ తేదీ నుండి మార్చుకోవచ్చునని మే 12 తేదీవరకు అవకాశమిచ్చారు ఈ అవకాశం కల్గిస్తున్నామని అధికారులు ప్రకటించారు ఈ బాండ్లను మార్చి 5 శాతం వడ్డీకి ప్రభుత్వానికి రుణంగా యిచ్చే 11 వ. తేదీ బాండ్ల కాలాన్ని పొడిగించవలసి యిస్తారు.

1947 కు పూర్వపు నాణేలు రద్దు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ప్రతిపక్ష పక్షపాతి దొమ్మ ఉంది. 1947 కు పూర్వం ముద్రించబడిన రూపాయి అర్థ రూపాయి, పావులా నాణేలు 1968 ఏప్రిల్ 1 నుండి చెల్లవేరవని అధికారయుత పత్రికా ప్రకటన వెలువడింది.

ఈ నాణేల చెలామణి ఇంతకుపూర్వమే బాగా తగ్గిపోయిందనీ అయితే అవి ఇప్పుడు లావాదేవీలలో పూర్తిగా చెల్లవేరవని ప్రకటించటం జరిగిందనీ ప్రకటన పేర్కొంది.

1947 సంవత్సరం ఆ తరువాత సంవత్సరంలో ముద్రించబడినవి మాత్రం తప్పకుండా పూర్తిగా చెలామణి అవుతాయి

అయితే చెల్లుబాటుకాదని ప్రకటించబడిన ఈ నాణేలన్నిటినీ కూడా రిజర్వ్ బ్యాంకుకు చెందిన అన్ని ఏజన్సీలు, సబ్ ఏజన్సీలు, కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు (ప్రభుత్వ ట్రెజరీలు, సబ్ ట్రెజరీలు, పోస్టాఫీసులు, రైల్వేస్టేషనులు, రైల్వే ఆఫీసు లన్నిటలోనూ 1968 సెప్టెంబరు 30 వరకు స్వీకరించుకుంటారు.

గుజరాత్‌లో పెట్రోరసాయనిక ఉత్పత్తి సంస్థ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

గుజరాత్‌లోని కొయాలిలో కర్మాగారం వద్ద నిర్మించే పెట్రోరసాయనిక ఉత్పత్తి సంస్థపై మొత్తం 180 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టబడుతోంది.

ఈ విషయాన్ని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ నేడు తెలియపరిచారు.

ఆయన కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ ఆర్కేతపసింగ్‌ను నేడు కలుసుకొనిన గంటసేపు తర్పలు జరిపారు.

మొత్తం ఈ సంస్థ నిర్మాణానికి 39 నుండి 40 కోట్ల రూపాయలవరకు అవుతుంది. ఇది ప్రభుత్వ రంగానికి చెందినది.

పార్లమెంటరీ కమిటీ ఎన్నికలు

కాంగ్రెస్‌కు శృంగభంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

పబ్లిక్ రంగ సంస్థల వ్యవహారాల కమిటీకి లోక్‌సభ నుండి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 5 స్థానాలు, ప్రతిపక్షానికి 5 స్థానాలు వచ్చాయి.

ఎన్నిక పద్ధతిలో రేషనాలిటీ ప్రాతిపదికన ప్రకటించబడినవి. ఈ పద్ధతిలో కాంగ్రెస్‌కు 5 గ్రూపు కల్గించాయి 10 సీట్లకు కమిటీ అయితే అయినా వస్తాయని కాంగ్రెస్ విశ్వసించింది.

దాదా మంది కాంగ్రెస్ సభ్యులు పార్టీకి లేకపోవటం దీనికి కారణమని అంటున్నారు.

మరో విధంగా ఏమంటే పబ్లిక్ అకౌంట్స్ కమిటీలోగాని ఇప్పుడు ఈ కమిటీలోగాని యస్. యస్. పి. కి స్థానం లేకుండా పోయింది. యస్. యస్. పి. కి వున్న బలానికి కమిటీ ఒక్క సీటుకూడా దక్కి వుండాల్సింది.

కమిటీలో కాంగ్రెస్ సభ్యులు ఇద్దరు మాత్రమే ఎన్నికయ్యారు. ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్ష పార్టీలకు చెందినవారు. ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు ఎన్నికయ్యారు. ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు ఎన్నికయ్యారు. ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు ఎన్నికయ్యారు. ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు ఎన్నికయ్యారు.

నర్మదా నదీజలాల వివాదం

ప్రధానితో ముఖ్యమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

నర్మదా నదీజలాల వివాదం గురించి, మధ్యప్రదేశ్ గుజరాత్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ రోజు ప్రధాని ఇందిరా గాంధీతో విడివిడిగా సంప్రదించారు జరిపారు.

ఈ సమస్యపై తుది నిర్ణయం చేసే ముందు మరోసారి తాము చెప్పే విషయాలు వినటానికి ప్రధాని అంగీకరించారని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పత్రికల వారికి చెప్పారు.

నర్మదా ప్రాజెక్టు పనిని త్వరితం చేయటానికి తర్పలు కేంద్రప్రభుత్వం ఇవ్వగలదని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయి చెప్పారు.

అసలు వివాదం అనేది లేదని, మధ్య పక్షపాతి అనే ప్రశ్న కిలేదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సింగ్ అన్నారు.

వివాదం అనేది లేదనటం సరికాదని ఇందిరాగాంధీ తనతో అన్నారని శ్రీ సింగ్ చెప్పారు.

తిరిగి వివాదంలో సంబంధం వున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం జరిపితే జరగవచ్చునని గుజరాత్ ముఖ్యమంత్రి అన్నారు.

వివిధ శాఖల బడ్జెట్ పద్దులకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

వివిధ శాఖల పద్దులకు సంబంధించిన బడ్జెట్ డిమాండ్లను లోక్‌సభ ఈ రోజున ఆమోదించటం పూర్తయ్యింది.

ఈ సంవత్సరం అప్రోప్రియేషన్ బిల్లు కూడా లోక్‌సభ ఆమోదం పొందింది

పైసా విలువ పాలసీ అయితే బడ్జెట్ ఆమోదం పూర్తయినట్లే. పైసా విలువపై చర్చ రేపటినుండి ప్రారంభం అవుతుంది.

1968-69 అప్రోప్రియేషన్ బిల్లుకింద రు. 18.482 కోట్ల వ్యయానికి లోక్‌సభ అనుమతి యిచ్చింది.

బిల్లును ఆర్థిక మంత్రి మొరార్జీ ప్రతిపాదించారు.

బడేగులాంకు ప్రధాని జోహార్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

గత మంగళవారం మరణించిన ప్రఖ్యాత కళాకారుడు సంగీత విద్వాంసుడు ఉస్తాద్ బడేగులాం అలీఖాన్‌కు శ్రద్ధాంజలి అర్పిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ "అమర సంగీత జీవనంలో" అని జోహార్లు అన్నారు.

అమర స్వరం మూగబోయింది అయితే అమర సారం గంధర్వస్వరం చిరకాలం స్మృతుల్లో నిలిచిపోతుంది అని ఆమె అన్నారు.

మధ్యప్రదేశ్ రాజకీయ పరిస్థితి

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

మధ్యప్రదేశ్ ప్రభుత్వం నుండి జనసంఘం మంత్రులు రాజీనామా యివ్వాలని నిర్ణయించుకొన్న దృష్ట్యా యేర్పడిన రాజకీయ పరిస్థితిని కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నేటి రాత్రి సమీక్షించింది.

అన్నదే ఒకనిర్ణయానికి రావటం వుందిగానని, కొంత కాలంపాటు పరిస్థితులను గమనిస్తూవుండాలని బోర్డుసభ్యులు అభిప్రాయపడ్డారు.

అస్సాం నుండి రాష్ట్రపతి పాలన జరిగే ఎన్నికలలో శ్రీ డి. అరుణాచారిని నామినేట్ చేయడానికి బోర్డు నిర్ణయించింది.

పాకిస్తాన్‌లో భారత ఖైదీలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

హోంమంత్రి దావర్ శ్రీ వి. వరదరాజన్ తదితరులు నేడు ప్రశ్నకు సమాధానమిస్తూ 1971 పాకిస్తాన్ - అస్సాం సరిహద్దులో 21 మంది భారత జాతీయుల్ని పాకిస్తాను సైనికులు ఈ మధ్య ఎత్తుకుపోవటాన్ని దృష్టిసారిస్తారు.

వారిలో 4 గురిని విడుదల చేయడం జరిగిందని ఇంకా 25 మంది పాకిస్తాన్‌లో ఖైదీలుగా ఉన్నారని చెప్పారు. ఉభయ దేశాల పోలీసు అధికారుల మధ్య ఒప్పందాలు జరిగి దృష్ట్యా తక్కిన వారి విడుదల కూడా త్వరలోనే అవుతుందని తాను భావిస్తున్నానన్నారు. ఈ విషయాన్ని హైకమిషనర్ స్థాయిలో తర్కిస్తామని చెప్పారు.

పౌరులఫిర్యాదులు ఖాతరుచేయని వారిపై చర్యలు

సోవియట్ ప్రభుత్వ హెచ్చరిక

మాస్కో, ఏప్రిల్ 25

పౌరుల న్యాయమైన ఫిర్యాదులను ఖాతరు చేయని అధికారులకు శిక్షలవలసిరాగలవని సోవియట్ నాయకత్వం నేడు ఒక ఉత్తర్వులో హెచ్చరిక చేసింది

అలాంటి ఫిర్యాదులను ఖాతరు చేయని, లేకపోవటం చేసిన అధికారులపై క్రమశిక్షణా చర్య తీసుకోవడం జరుగుతుందని ఈ అధికారి విధులు నిర్లక్ష్యం చేయటంవలన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి వీలుగా వ్రాసిన ఉత్తరాన్ని కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ జనరల్ లియోనిడ్ బ్రెజ్నేవ్ సోవియట్ ప్రభుత్వం తన అధీనంలో తెలియచేసింది

ఇతరులను అప్రతిష్ట పాలు చెయ్యాలన్న ఉద్దేశ్యంతో ఫిర్యాదులు చేసే ప్రతి వ్యక్తిపైనా తప్పుడు ప్రచారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవడమనేది గూడా హెచ్చరించింది.

రైతులకు ప్రోత్సాహకరధరలు

శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగం

హైదరాబాదు, ఏప్రిల్ 25

అభివృద్ధి చెందిన, ధరలు ఉన్నప్పుడే వ్యవసాయదారులకి ప్రోత్సాహకరంగా వుంటాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నేడిక్కడ అన్నారు.

విత్తనం ఉత్పత్తి కేంద్రాల కార్యక్రమం క్రింద యిక్కడ కేటాయించిన వీడ్కోలు సభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

గత ఏడాది ఆంధ్ర రైతులు టి. ఎన్.1 రకం వరిని సేకరించారు. అయితే ఆ రకం ధాన్యానికి నిర్ణయించిన ధర లాభకరంగా లేనికారణంగా ఈ ఏడాది ఆ రకమైన వరిని వేయలేదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

నేటి రైతు తన జీవన ప్రమాణాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు మార్కెట్టింగ్‌వ్యవస్థ సమర్థవంతంగా మార్చుతున్నారని తెలిపారు.

వాణిజ్యపంటలు ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి శాస్త్రీయ వ్యవసాయ విజ్ఞానం అవసరమని అన్నారు

వ్యవసాయ విశ్వ విద్యాలయంలో డిగ్రీలు పుచ్చుకున్న విద్యార్థులు ఉద్యోగాల వేటకు పరుగులెడకుండా వ్యవసాయం చేయాలని శ్రీ తిమ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ ఎకరం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఓ. పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

కేంద్రం ఆంధ్రను అభినందిస్తున్నదట

మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని అభియోగం

హైదరాబాద్, ఏప్రిల్ 26

కృష్ణా, గోదావరి జలాల వివాదంలో కేంద్ర విద్యుత్, నీటి పారుదల మంత్రిత్వశాఖ మహారాష్ట్రపై వక్ర పాతం అనుసరిస్తోందని మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వసంతరావు నాయక్ నేడిక్కడ ఆరోపించారు.

కేంద్రం ఆంధ్రను అభినందిస్తున్నదట

దర్శకత్వం: A.C. త్రిలోకచందర్ M.A మాటలు: D.V. నరసరాజు B.A. నిర్మాణం: ఉమా ప్రొడక్షన్స్

విజయవాడ శ్రీ దుర్గాకళామందిరంలో 30-4-68 నుండి 1-90 క్లాసు అడ్వాన్సు బుకింగు యివ్వబడును.



మార్క్సిస్టుల మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు ఫెడరేషన్ మహాసభ వాయిదా

తిరుపతి యూనియన్ కార్యకర్తలు వ్యతిరేకించిన ఫలితంగా

(విశాలాంధ్ర విలేకరి)

తిరుపతి, ఏప్రిల్ 26

మార్క్సిస్టులు తిరుపతిలో జరుపదల్చుకొన్న ప్రదేశ్ మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు ఫెడరేషన్ పోటీ మహాసభ వాయిదా పడింది. మహాసభను తిరుపతిలో జరుపుటకు - స్థానిక తిరుమల - తిరుపతి దేవస్థానం ట్రాన్సుపోర్టు వర్కర్సు యూనియన్ వ్యతిరేకించడమే కారణము. - ప్రస్తుత యేర్పాటు ప్రకారం జరిపే మహాసభలో అధిక సంఖ్య కార్యకర్తలు పాల్గొనరని తెలుస్తుంది.

కమ్యూనిస్టుపార్టీని రెండుగా చీల్చి - కమ్యూనిస్టు ఉద్యమాన్ని దెబ్బతీసిన గత కార్మికోద్యమంలో కూడా చిచ్చు పెట్టేందుకు మార్క్సిస్టులు తిమగ్గుతున్నారు. ఎక్కడి కక్కడి కార్మిక సంఘాలను చీల్చడంలోభాగంగానే ప్రదేశ్ మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు ఫెడరేషన్ మహాసభ జరగిపోయిన పోటీ మహాసభ జరిపేందుకు తలపడుతున్నారు.

మహాసభ జరుపుకొనేందుకు అనువైన పరిస్థితి లేనందుకు ఎన్నో తిప్పలు పడ్డ తర్వాత తిరుపతిలో మహాసభ జరుపాలని నిర్ణయించి తిరుపతి మార్క్సిస్టులను శ్రీ బాలాజీదాస్ కోరడం జరిగింది.

తిరుపతిదేవస్థానం ట్రాన్సుపోర్టువర్కర్స్ యూనియన్ మార్క్సిస్టుల ఆధ్వర్యాన నడుస్తున్నది. గాన ఆ యూనియన్‌ను మహాసభ యేర్పాటుకు వినియోగించుకుని యూనియన్ కార్యకర్తల సమావేశంలో శ్రీ బాలాజీదాస్ అర్థించడం జరిగింది. కాని యూనియన్ కార్యవర్గంలో అధికసంఖ్యాకులుగానున్న మార్క్సిస్టుపార్టీ వత్తుడికాని వారు - దాసు - ఆదేశమును వ్యతిరేకించి మార్క్సిస్టుల మహాసభలాంటిది తాము జరుపబోమని చెప్పారు.

ఇదంతా మార్క్సిస్టుల తర్కంను పరిశీలించిన తర్వాత ప్రదేశ్ మోటార్ కార్మిక పోటీ మహాసభ తిరుపతిలో జరుపవద్దని, జరిపినా తాము అందులో పాల్గొనబోమని యూనియన్ అధ్యక్షుడు స్థానిక మార్క్సిస్టు నాయకుడు శ్రీ వెంకటస్వామికి ఎలుపుచేసినట్లు ట్రాన్సుపోర్టు వర్కర్సు యూనియన్ కార్యకర్తలు తెలియజేశారు.

పైగా ఎర్రకథ చిత్రమైన విశేషమేమంటే విన్న మొన్నటి వరకు యూనియన్ తరపున కార్యకర్తలు చూస్తుండేవి శ్రీ ఎ. అయ్యా (మాజీ ఎమ్మెల్యే కార్యదర్శి. ప్రస్తుతం కార్యవర్గ సభ్యుడు) శ్రీ ఆర్. యం. కృష్ణయ్య (ప్రధాన కార్యదర్శి) గతంలో టి. టి. డి. కార్మికులకు మరియు కార్మిక యూనియన్ మార్క్సిస్టులతో ఎలాంటి సంబంధం లేదని తెలియజేసిన పేపరయినా కూడా శ్రీ వెంకటస్వామి దృష్టికి రావడం జరిగింది.

ఈ స్థితిలో మార్క్సిస్టు నాయకుడు శ్రీ పి. పూరి ప్రసాదరావుకు, శ్రీ బాలాజీదాసుకు మాట ఇచ్చిన శ్రీ వెంకటస్వామి తిరుపతిలో మోటారు కార్మిక మహాసభ జరుపకుండా ఎలా తప్పించుకోగలడు? తిరుపతి మార్క్సిస్టులను గడ్డు పరిస్థితి ఎదురైంది.

మార్చి 25 తారీకు యూనియన్ అఫీసునందు జరిగిన యూనియన్ కార్యవర్గసమావేశంలో. ఎలాగైనా తిరుపతిలో మహాసభ జరిపి తీరాలని మార్క్సిస్టులు గట్టి పట్టుపట్టి ఎదురైంది.

కాని పరిస్థితి ఏప్రిల్ 20 21 తేదీలలో జరగాల్సిన మహాసభ వాయిదా పడింది. తిరిగి మే 4, 5 తారీఖుల్లోనికి మార్చుకున్నారు.

ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. యం. కృష్ణయ్య కూడా రాజీనామా చేశారు.

450 మందిగల సభ్యులలో కేవలం 80 మందితో ఏప్రిల్ 20 వ తారీఖు రాత్రి యూనియన్ జనరల్‌బాడీ సమావేశం జరిపి తన వార్షికి నమ్మకమైన వ్యక్తిని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొని - తిరిగి మహాసభ యేర్పాట్లు సాగిస్తున్నారు. మహాసభ యెడల స్థానిక మోటారు కార్మికుల వ్యతిరేక వైఖరి పరిశీలిస్తే తిరిగి మరొకమారు మహాసభను వాయిదా వేసుకోవాల్సిన దుస్థితి తప్పినట్లులేదు.

రాష్ట్రాలకు గోధుమ సరఫరా

ఆదిలాబాద్, ఏప్రిల్ 25

వచ్చే మే 4 నుండి ఎత్తివేయ నున్న గోధుమను దిగుమతిచేసే ఏర్పాట్ల వేళాలు ఆహార కార్పొరేషన్ ఛైర్మన్ కారి శ్రీ ఆర్. రంగాచారియా నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ వెల్లడించారు.

మనూరు వేయబడిన గోధుమ సరఫరాలుండి రవాణా చేయబడిన మొత్తం 3 లక్షల టన్నుల గోధుమలో 80 వేల టన్నులు అస్సాం, బీహార్, మద్రాసు, గుజరాత్ రాష్ట్రాలకు ఎక్కువ పంపిణీ చేశారట. మహారాష్ట్ర రిపబ్లిక్‌లోని వెంబర్ స్టోర్ డిపోలకు రవాణా చేయబడ్డాయని చెప్పారు.

కిచ్ సత్యాగ్రహంలో పాల్గొనాలని శ్రీ శంకరాచార్య

బరోడా, ఏప్రిల్ 26

తనను ఆహ్వానిస్తే తాను కూడా కిచ్ సత్యాగ్రహంలో పాల్గొంటానని శ్రీ శంకరాచార్యులు విన్న ఇక్కడచేసిన ప్రకటనను పునస్కరించుకొని ఆయనను ఆహ్వానించాలని కిచ్ ఆందోళన సమితి తీర్మానించింది.

సమితి కార్యక్రమం తనకు అనుకూలంగా వుంటే తాను సత్యాగ్రహంలో పాల్గొంటానని శ్రీ శంకరాచార్యులు ప్రకటించారు. కాని సత్యాగ్రహం రాజకీయోద్దేశంతో కూడినది కాదని ఆయన హెచ్చరించారు.

క్రీడా రంగం

డేవిస్ కప్ పోటీలు

ఇండోనేషియాపై పిలిప్పైన్స్ గెలిచే అవకాశం

మనిలా ఏప్రిల్ 25

రేపక్కడ ఇండోనేషియా పిలిప్పైన్స్‌కు మధ్య జరగబోయే డేవిస్ కప్ పోటీలో పిలిప్పైన్స్‌కు గెలిచే అవకాశం వున్నది.

పిలిప్పైన్స్ టీము కెప్టెను అల్బర్టో వ్యాఖ్యానిస్తూ రెండూ పోరా పోరీ టీము లేనని చెప్పారు.

ఈ రెండింటిలో గెలిచిన టీము వచ్చే సెంటోమోలో జపాను టీము మీద ఆడవలసి వుంటుంది.

తూర్పు జర్మనీతో డేవిస్‌కప్ పోటీలు

భారత - సింహళాల మధ్య

గౌహతి, ఏప్రిల్ 25

తూర్పు జర్మనీతో డేవిస్ కప్ పోటీలు రేపు నెహ్రూ స్టేడియం లోప్రారంభమవుతాయి. మొదటిసింగిల్సు లో రమేష్ అమృతరాజు క్యామినోతో సింహళ ఆటగాడు పి. యస్. కుమారన్ తోడ్ ఆడగాడు బైటిస్‌ముల్లతో పోటీపడుతాడు. ఈ పోటీ సాయంత్రం 2 గంటలకు ప్రారంభమవుతుంది.

ప్రేమ్‌జిత్ కంకణాలతో ప్రాక్టీసు చేస్తుండగా మణికట్టుపై గాయం తగిలినందువల్ల అతని స్థానంలో ఆడడానికి ముత్తు వచ్చారు.

ఇంకా ఈ సంవత్సరం ఇద్దరు కొత్త ఆటగాళ్ళను ప్రవేశపెడుతున్నది గౌరవ మిశ్రా (18 వయ) అనంద్ అమృతరాజ్ ప్రేమ్‌జిత్‌లాల్ వీరిద్దరు ఆడనవి ఆటగాళ్లుగా మాత్రమే వుంటారు.

కేరళలో బియ్యం రేషన్

కేరళ కాంగ్రెసు అధ్యక్షునికి శ్రీ జగజీవన్‌రాం తంతి

తిరువనంతపురం, ఏప్రిల్ 25

కేరళలో బియ్యం రేషనును కి బియ్యం నుంచి పెంచవద్దని రాష్ట్ర ప్రజలకు కేంద్రం ఆదేశమేమీ ఇవ్వలేదని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, రాష్ట్ర మంత్రి ఆహార మంత్రి శ్రీ జగజీవన్‌రాం ఎంపిక చెన్నాగారు తెలిపారు.

కనీసం ఒక మాసం రోజులకు సరిపోను బియ్యం నిల్వలు యేర్పరచేంత వరకు బియ్యం రేషన్‌గా పెట్టిన కోటను పునఃపరిశీలించవలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి సలహా యివ్వనున్నట్లు ఆ తంతిలో తెలియజేశారు.

కేరళకు పొరుగు ప్రదేశాలకు ఎక్కువగా బియ్యాన్ని పంపడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

తెండరు

గ్రామ పంచాయితీ, చిట్టూరు.

Roc No. 241/68. తే. 24.4.68

కృష్ణాజిల్లా దివి తాలూకా చిట్టూరు గ్రామ పంచాయితీ ఏరియాలో యీ దిగువన ఉపహరించిన పనులు చేయుటకు తెండర్లు కోరబడుచున్నవి. సదరు తెండర్లు ది 10.5.1968 సాయంత్రం 3.00 గంటల వరకూ చిట్టూరు గ్రామ పంచాయితీ ఆఫీసులో సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే తీసుకొనబడును. మరియు సదరు తెండర్లు అదే రోజున సాయంత్రం 3.15 గంటలకు పాటలైన తెండరుదార్ల సమక్షము తెండర్లు తీయబడును. తెండరుదార్లు 1 రోజు ముందుగా తెండరు దరఖాస్తు పెట్టింది సదరు రశీదును జతపర్చవలెను. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.

పని వివరం: రాయన్న చెక్కుకు ఉత్తరపు వైపున రిటైనింగ్ వాల్ కట్టుట.

ఎస్టిమేటు మొత్తం: రు 14000/- లు.

తెండరు దరావతు: రు 700/-లు

(సం) ఎన్. నరసింహారావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
చిట్టూరు గ్రామ పంచాయితీ
దివి తాలూకా, 24.4.68

తెండరు ప్రకటన

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ పట్టణ మునిసిపల్ ఎస్టేటు ట్రైనింగు యినిస్టిట్యూటునందు ఈ దిగువ ఉపహరించిన రెండు రోడ్‌రోలు పేరు కొరకు పిలువ పేరిన తెండరులు 13—5—68 సాయంత్రము 3 గంటల వరకు ప్రిన్సిపాల్ ఎస్టేటు ట్రైనింగు యినిస్టిట్యూటునందు దాఖలు చేసుకొనవలెను.

రోడ్ రోలు పరిమాణములు

(1) పొడవు - 22'
(2) వెడల్పు - 7½'
(3) చక్రము - 3' 3"
(4) మందము - 2'.8"

పైన ఉపహరించిన రోడ్‌రోలు ప్రిన్సిపాల్ ఎస్టేటు ట్రైనింగు యినిస్టిట్యూటులో కలదు. ఎవరైనా తెండరు దాఖలు చేసినట్లయితే ఆఫీసు పనిచేయుచోటనే పరిశీలించుకొనవచ్చును. అదేరోజు సాయంత్రము 4—00 గంటలకు తెండరుదారుల సమక్షమున పిలిచిన తెండర్లు ప్రిన్సిపాల్ గారిచే తెరవబడును.

పరిస్థితి తెండరులను అంగీకరించుటకు గాని, తిరస్కరించుటకుగాని ప్రిన్సిపాల్ గారి పర్యాధికారములు కలవు.

మిగిలిన ఏమైన వివరములు తెలిసికొనదలచినవి తెండరుదారుడు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) దేవరా. వి. యస్.
ప్రిన్సిపాల్ యిన్‌చార్జ్
ఎస్టేటు ట్రైనింగు యినిస్టిట్యూటు,
కాకినాడ.



విశాలాంధ్ర విలేకరి సమితి తరపున ఎడిటర్ (ఎడిటర్), ఆంధ్ర పబ్లిషర్ కొత్తగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు: పేరిశెట్టి శ్రీనివాసమూర్తి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1.